

## కన్మనూర్‌లో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

◆ విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

అడ్డాకుల మండలం కన్మనూర్ గ్రామంలో శుక్రవారం అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టను నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి ఆలయ కమిటీ తరపున ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు అగ్గి రాముడు భరత్ సురేష్ కురుమూర్తి వెంకటేష్ వివేక్ రవి చిలకటోని పల్లి డీలర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## విద్యా కుసుమం సానియాకు సత్కారం!

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యా కుసుమం సానియా ను మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ ఆకాంక్షించారు. ఇంటర్ ఒకేషనల్ ఫలితాల్లో చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీకి చెందిన విద్యార్థిని సానియా 1000/960 మార్కులతో జిల్లా ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా గురువారం రాత్రి ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించిన సానియా పట్టుదలతో చదువులో రాణించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఉమా, సహాయ కార్యదర్శి సాయిలీల, కాలనీవాసులు జలంధర్ గౌడ్, వినోద్, వెంకటేష్, జుబేర్, చత్రూ నాయక్, మల్లేష్, తజహర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

పెద్దమందడి మండల పరిధిలోని బలిజపల్లి ఎర్రగట్టు తండాలో నూతనంగా ప్రతిష్టించిన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గ్రామస్తులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ గట్ల ఖానాపురం ఎంపీటీసీ దామోదర్ నాయకులు వెల్టూర్ శ్రీనివాస్ రెడ్డి సత్యశీలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన కాంగ్రెస్ నాయకులు డా.కోట రాంబాబు

## పలు కార్యక్రమాలకు స్థానిక నాయకులతో కలిసి హాజరైన డా.కోట రాంబాబు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర ఏప్రిల్ 26:**

మొదటిగా మధిర లోని సుందరయ్య నగర్ లోని లక్కీ టవర్స్ నందు జరుగుతున్న తాళ్లూరి వెంకటేశ్వర్లు, మాంచాలి దంపతుల కుమార్తెలు నూతన వస్త్రాలంకరణ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించి వారికి నూతన వస్త్రాలను కానుకగా అందించారు.అనంతరం గంపలగూడెం మండలం పెనుగోలను గ్రామంలో కంచేపోగు కృష్ణ, విజయదుర్గ ల వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎర్రుపాలెం మండలం సఖునవీడు గ్రామంలో చాట్ల రత్న కావ్య, గోపీచంద్ ల వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం తక్కెళ్ళపాడు గ్రామంలో కూరపాటి ప్రియాంక, మనికుమార్ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మీనవోలు గ్రామంలో తుండ్ల శివ, వర్షిత



దంపతుల కుమారుడు అన్నప్రాసన వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.అనంతరం బోనకల్ మండలం చిరునోముల గ్రామంలో నిమ్మతోట గోపాలరావు, ప్రియాంక ల వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు..అనంతరం చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో కొల్లి పుల్లయ్య కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమాల్లో డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అమరవాది సత్యనారాయణ రెడ్డి, కర్నాటి అశోక్, కోట డేవిడ్, బొబ్బిల్లపాటి బాబూరావు, కూరపాటి సునీల్, టీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చిన్న శ్రీను, ఎంపిటిసి భగవాన్, మాజీ సర్పంచ్ చాట్ల సురేష్, బీరెల్లి కృష్ణ, మండల నాయకులు, ఆయా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

◆ కారు గుర్తుకు ఓటేద్దాం మల్కాజ్గిరిని అభివృద్ధి చేసుకుందాం

◆ నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్

**నేటి ఫోకస్ న్యూస్,నాచారం:**

మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ ఉప్పల్ ఎన్నికలు ఇన్చార్జి జహంగీర్ పాషా ఆధ్వర్యంలో నాచారంలో అన్నపూర్ణ కాలనీ, న్యూరాఘవేంద్ర నగర్ లో గడపగడపకు తిరుగుతూ స్థానికుడైన రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు అనంతరం స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో బండారి లక్ష్మారెడ్డి కి ఏ విధంగా కష్టపడి పని చేసి గెలిపించాము అంతకన్నా రెట్టింపుగా మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుడు లాగా పనిచేసి మల్కాజ్గిరి గడ్డపైన గులాబీ జెండా ఎగురవేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షుడు మేకల ముత్యం రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు విట్టల్ యాదవ్, సీనియర్ నాయకులు టేకులపల్లి రామచందర్ , సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.








## ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- కార్యకర్తకు ఏ ఆపద వచ్చినా వారి ఆపదలో ముందు ఉంటా
- కాంగ్రెస్ కార్యకర్త మమతను ఆపదలో ఆదుకున్న
- నాచారం కాంగ్రెస్ పార్టీ 6వ డివిజన్ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్

**నేటి ఫోకస్ న్యూస్,నాచారం:**

నాచారం డివిజన్ లో కాంగ్రెస్ కార్యకర్త మమత అనారోగ్యం కారణంగా హాస్పిటల్ లో చేరడం జరిగింది సుజాతకు రక్తం అవసరం ఉందని నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్ దృష్టికి వచ్చింది ఈ విషయానికి వెంటనే స్పందించిన శ్రీకాంత్ గౌడ్ కాంగ్రెస్ కార్యకర్తలకు రక్తదానం చేయాలని పిలుపునివ్వడం జరిగింది వెంటనే స్పందించిన కాంగ్రెస్ కార్యకర్తలు సిహెచ్ నరేష్, జాఫర్ మమత కు కావాల్సిన రక్తాన్ని రక్తదానం చేయడం జరిగింది రక్తదానం చేసిన కార్యకర్తలకు బండారం శ్రీకాంత్ గౌడ్ ధన్యవాదాలు తెలపడం జరిగింది ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తల కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఏ ఆపద వచ్చినా మీ ఆపదలో ముందు ఉంటానని ఆయన కాంగ్రెస్ కార్యకర్తలకు భరోసా నిచ్చారు కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మీకు ఏ కష్టం వచ్చినా నా దృష్టికి తీసుకురావాలని కాంగ్రెస్ కార్యకర్తకు ఎల్లవేళలా ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి మందుమూల పరమేశ్వర్ రెడ్డి సహాయసహకారాలు ఉంటాయని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అండదండలు ఉంటాయని ఏ ఒక్క కార్యకర్త కూడా అధైర్య పడవద్దు అని మీ కష్టసుఖాలలో పాలుపంచుకుంటామని ఆయన కాంగ్రెస్ కార్యకర్తలకు భరోసానిచ్చారు.







## వివాహ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేత

**నేటి ఫోకస్ న్యూస్ వేములపల్లి ఏప్రిల్ 26**

వేములపల్లి మండల పరిధిలోని మొల్కపట్నం గ్రామంలో పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మరియు వేములపల్లి మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు పెరెల్లి నగేష్ నూతన వధువులను ఆశీర్వదించి అనంతరం వారి తండ్రి గారైనా పేరెల్లి వెంకటయ్య ఫౌండేషన్ ద్వారా గ్రామానికి చెందిన ఉగ్గుడి లింగయ్య-లింగమ్మ గార్ల కుమార్తె ఇందు వివాహం సందర్భంగా 5116రూ"మరియు బొడ్డుపల్లి సైదులు-సరిత గార్ల కుమార్తె యామిని వివాహం సందర్భంగా 5116 రూ' 'మరియు మామిడి అర్జున్-విజయలక్ష్మి గార్ల కుమార్తె దీపిక వివాహ సందర్భంగా 5116 రూపాయలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాదురి కిరణ్ రెడ్డి గారు, పాశం శ్రీనివాస్ రెడ్డి గారు, పందుల పెద్ద సైదులు, కొల్లిపాక సోమయ్య, బొమ్మగాన్ని రామచంద్రయ్య,పందుల చిన్న సైదులు, తండు అంజయ్య , కన్నెబోయిన తిరుపతయ్య ,బోడ్డు జానకి రాముడు, జేరిపోతుల సురేందర్ ముత్తుట్, బొమ్మగాని అశోక్, గుడుగుండ్ల సైదులు, అనంతుల పరశు రాములు, మోసాల కిరణ్, జేరిపోతుల శోభన్ బాబు, పాలకూరి మహేష్, జేరిపోతుల సూరి, బొమ్మగాన్ని నవీన్, బొమ్మగాని బన్నీ తదితరులు పాల్గొన్నారు.